# 'మోర్' మార్కెట్లో
# ప్రైవేట్ వస్తువుల అమ్మకాలు




విశాఖపట్నం, మార్చి 6(వాయిస్‌టుడే): ఉత్తరాంధ్ర జిల్లాల్లో వున్న 'మోర్' సూపర్ మార్కెట్‌లో ప్రైవేట్ లేబుల్ వస్తువులు అమ్మనున్నామని బిర్లా ఆదిత్య రిటెయిల్ లిమిటెడ్ సి.ఈ.ఓ థామస్ వర్లీ తెలిపారు. శుక్రవారం నాడు నగరంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిర్లా ఆదిత్య రిటెయిల్ సంస్థ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 650 సూపర్ మార్కెట్లు. 2 హైపర్ మార్కెట్లు వుండగా ఉత్తరాంధ్ర జిల్లాల ఆయన తూర్పుగోదావరి. విశాఖపట్న, విజయనగరం, శ్రీకాకుళం 30 మోర్ మార్కెట్లు వున్నామని చెప్పారు. తమ స్టాల్స్ ద్వారా దేశ వ్యాప్తంగా సుమారు 2 లక్షల వినియోగ దారులు షాపింగ్ చేస్తున్నారని తెలిపారు. 2007వ సంవత్సరంలో దేశ వ్యాప్తంగా తను ప్రారంభించానని, రిటెయిల్ వ్యాపారం 30 నుంచి 40 శాతం వాటాను ప్రైవేట్ ద్వారా మార్కెట్ ద్వారా పొందాలని భావిస్తున్నామని ఆయన చెప్పారు. అందులో బాగంగా మోర్ తన సొంత లేబుళ్ళతో వున్న ఉత్పత్తులను కొనుగోలు దారులకు విస్తృత స్థాయిలో అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు శశి, ఉమ తదితరులు పాల్గొన్నారు.